# అరేంజ్‌డ్ లవ్

ఎమ్. వారా



"వేంకటేశ్వర స్వామిగారు ఎక్కడుంటా రండీ?"

"ఏ వేంకటేశ్వరస్వామి" అంటూ ప్రశ్నించాడు బి—ఫోర్ క్లర్క్.

"ఆ ఏడు కొండల వాడు కాదండీ. వి. వేంకటేశ్వరస్వామి గారు, యు. డి. సి." అంటూ అందంగా మందహాసం చేసి కళ్ళజోడు సవరించుకుంది పద్మావతిదేవి.

"ఓ... వి. వి. స్వామి... లోన్ కోసమా?" బి—ఫోర్ సందేహం తాను వచ్చిన పని గుప్తంగా ఉంచాలని 'అవు' నన్నట్లు తల ఊపింది దేవి. కళ్ళని చక్రాల్లా తిప్పింది.

"లోన్స్ సెక్షన్ థర్డ్ ఫ్లోర్." అతని మాటలు పూర్తి కాలేదు.

"థాంక్స్" అంటూ గబగబా మేడ మెట్లు ఎక్కసాగింది దేవి.

వడిగా, వడివడిగా, వరద గోదావరిలా మెట్లు దిగుతున్న వేంకటేశ్వరస్వామి ఆమెని గమనించలేదు. ఆమె కూడా డిటో. ఆ మేడ మెట్ల మీద ఇద్దరూ ఢీ కొట్టుకున్నంత పని చేశారు. లిప్తమాత్ర కాలంలో వాళ్ళిద్దరి కళ్ళు కలుసుకున్నాయి.

చందమామ లాంటి ఆమె ముఖాన్ని చూడగానే స్వామి మనసు ఉద్రేకంతో సముద్ర కెరటంలా ఉవ్వెత్తున పొంగింది. అతని కొంటె చూపులతో గులాబీ రేకులాంటి దేవి బుగ్గలు విచ్చుకున్నాయి. వైట్ డ్రెస్ టకప్‌లోని ఆ ఆజాను బాహుణ్ణి ఆరాధనా పూర్వకంగా చూడసాగింది దేవి. లేత గులాబీ రంగు శారీలో ఘుమఘుమలాడుతున్న ఆమె అందానికి ముగ్ధుడై, మూగవాడైనాడు స్వామి.

అంతలో "నమస్టారూ...మీరు కొంచెం పక్కకి తొలగినా సరే... లేకుంటే నేను నిల్చున్న పళంగా సన్నబడడానికి మంత్రోపదేశం చేసినా సరే..." అని అతని వెనకున్న లంబోదరుడు హెచ్చరించే సరికి కంగారుపడ్డాడు స్వామి. సిగ్గుతో మొగ్గైంది దేవి.

ఇద్దరూ వీలైనంత దగ్గరై ఆయనకి దోవ ఇచ్చారు. ఆ లంబోదరుడు అతి జాగ్రత్తగా పొట్టని మోసుకుంటూ మెట్లు దిగసాగాడు.

ఈ అందగాడే తన జీవిత భాగస్వామైతే ఎంత బాగుంటుందని అర్జంట్‌గా కలలు గంటూ కళ్ళజోడు సవరించుకుంటూ గబగబా మేడ మెట్లు ఎక్కసాగింది దేవి.

ఈ అందాల బొమ్మలా ఆ పద్మావతిదేవి అయితే తన జీవిత మెంత ఆనందంగా ఉంటుందని హుషారుగా ఆలోచిస్తూ మేడ మెట్లు దిగసాగాడు స్వామి.

దేవి మూడో అంతస్తులో మెయిన్‌హాల్ గుమ్మం దగ్గర నిల్చుని ఆ హాలంతా కలియ జూసింది. 'లోన్స్‌సెక్షన్' బోర్డు కనబడగానే ఆమె గుండె వడివడిగా కొట్టుకుంది. తనకి కాబోయే జీవిత భాగస్వామి శ్రీ వి. వి. స్వామి ఎవరై ఉంటా రని అందర్నీ పరిశీలిస్తూ నెమ్మదిగా నడవ సాగింది.

మరుసటి రోజు తన పరీక్షా దినం. తనని చూడటానికి పెళ్ళి వారు వస్తున్నారు. ఇప్పటికి

తాను రెండు పరీక్షల్లో నెగ్గింది. బి. కామ్. పాసైంది. ఎ. జి. ఆఫీసులో ఉద్యోగం సంపాదించుకుంది. ఇక మూడో పరీక్ష జరగబోతున్నది. ఈ మాచ్ తప్పకుండా సెటిల్ అవుతుందని మంచి ధీమాలో ఉన్నారు నాన్న. అబ్బాయి చేసేది యు. డి. సి. ఉద్యోగమైనా బాగా ఆస్తిపరుడు. అతనికి చిక్కడపల్లిలో రెండు ఇళ్ళు ఉన్నాయి. ఇంటి అద్దెలే ఎనిమిది వందలొస్తాయి. బుద్ధిమంతుడు. అబ్బాయి నల్లగా ఉంటాడన్న మాటే గాని, మంచి కళ గల ముఖం. అయినా మగాళ్ళకి అందం ఎందుకు? అంటూ నాన్న పెళ్ళి కొడుకు వివరాలన్నీ వివరంగా చెప్పారు. అమ్మకీ, నాన్నకీ పిల్లవాడి ఆస్తిక విషయాలు కావాలి గానీ, అతని అంద చందాలతో పనిలేదు. పెళ్ళికొడుకు నల్లగా ఉంటాడని తెలిసినావే దేవికి ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. పెళ్ళి చూపులకి ముందుగానే అతణ్ణి చూడాలనే కుతూహలంతో ఆరోజు తన ఆఫీసుకు సెలవుపెట్టి అక్కడికి వచ్చింది.

"ఎవరు కావాలండీ" అని ఒక బొంగురు గొంతు పిలిచే సరికి ఉలిక్కి పడింది దేవి.

"వెంకటేశ్వరస్వామి గారు—వెంకటేశ్వర స్వామి గారు" అంటూ తడబడింది.

"నేనే ఆ వి. వి. స్వామిని" అంటూ బొంగురు గొంతు గారపట్టిన పళ్ళతో గోళ్ళని కొరుక్కుంటూ, తారులో మంచి తీసిన ఎలుకలా ఉన్న అతణ్ణి చూసి ఝడుసుకుంది దేవి.

"కూర్చోండి" అన్నాడు స్వామి ముక్కులో పక్కులు తీసుకుంటూ.

అతని చేష్టలకి ఆమె కడుపులో ఎవరో దేవినట్లయింది. పుడి చెవిలో చిటికెన వేలు జొనిపి "లోన్ అప్లికేషన్ కావాలా" అన్నాడు స్వామి చెవిలో గులిమి తీసుకుంటూ.

వినుకొండలవాడా! ఈ పురుషుడా నన్ను చూడబోయే పెళ్ళికొడుకని ఏడ్చినంత పని చేసింది దేవి. ఆమె ముఖ భంగిమలు పరిశీలిస్తూ "మీరేం వర్రీ పడకండి. మీ లోన్ శాంక్షన్ చేయించే పూచీ నాది. మీ అవసరం నా అవసరంగా భావించి మీకు అప్పు ఇప్పిస్తాను—సరేనా" అంటూ చిత్రిక పట్టినట్లు మోచేతుల్ని గోక్కోసాగాడు స్వామి.

దేవికి వాంతి వచ్చినంత పనయింది. కాని తమాయించుకుంది.

"పర్సనల్ గా మాట్లాడాలా? బయటికి రమ్మంటారా?" లంచాలు బాగా మరిగిన అతను అర చేతుల్లోని మట్టిని తొలుస్తూ ప్రశ్నించాడు.

'నా కర్మ' అనుకుంటూ తల బాదుకోబోయి మదురుని బలంగా జేబురుమాలుతో అద్దుకుంది దేవి. ఈ లంచగొండితో తన వివాహానికి అమ్మా, నాన్న చాలా ఆనందంగా అంగీకరిస్తారు—అందాన్ని కొరుక్కు తింటామా? డబ్బుంటే అన్ని సుఖాలు వస్తాయని బలవంతంగా తన మెడలో ఇతనిచేత తాళి కట్టిస్తారు... నో... నో... తాను ఒప్పుకో కూడదు. నిర్మొహమాటంగా ఈ స్వామి తనకి నచ్చలేదని, ఈ విలుగోడున్ని పెళ్ళి చేసుకోనని

## చీకటి

చీకటిని తిని వెన్నెలను
పంచేవాడు కార్మికుడు!
వెన్నెల మేసి చీకటిని
చిమ్మేది తదితరుడు!

-ఎల్లోరా

చెప్పెయ్యాలి....

"తలనెప్పిగా ఉందా? నా కమిషన్ గురించి ఆలోచిస్తున్నారా? కాంటీన్‌కి వెళ్దాం పదండి... అక్కడే హాయిగా మాట్లాడుకోవచ్చును... ఏమంటారు?" అంటూ గరుసెక్కిన తన గెడ్డాన్ని నిమురుకుంటూ పళ్ళికిలించాడు స్వామి.

దేవి దగ్గర సమాధానం లేదు. భగవంతుడా! ఈ స్వామి బారి నుంచి తనను కాపాడమని మూగగా ప్రార్థిస్తున్నది.

"మిమ్మల్ని అయ్యగారు పిలుస్తున్నా"రని ప్యూన్ చెప్పగానే, "త్రీ మినిట్స్...వెయిట్ చేయండి... ఆఫీసరుగారు పిలుస్తున్నారు... ఇప్పుడే వస్తాను" అంటూ హడావిడిగా బుర్ర గోక్కుంటూ వెళ్ళాడు స్వామి.

'బ్రతుకుజీవుడా' అనుకుంటూ ఒక్క అంగలో ఆ హాల్‌ని దాటింది దేవి.

"బాస్... ఈ అమ్మడు మన స్వామి కోసం రాలేదు. ఎకౌంట్స్ సెక్షన్‌లో పని చేస్తున్న స్వామి కోసం వచ్చింది. ఇద్దరి పేర్లు వి. వెంకటేశ్వర స్వామి కావడంవల్ల వచ్చింది చిక్కు. ఎవరో రాంగ్ లీడ్ ఇచ్చి ఉంటారు" అన్నాడు టైపిస్టు.

"నీకెలా తెలుసు" అన్నా డతని కొలీగ్.

"ఈ అమ్మాయి పేరు పద్మావతీ దేవి. మా పేటలోనే ఉంటున్నది. పెళ్ళి చూపులు జరగబోతున్నాయి. పెళ్ళి కొడుకు ఎవరో కాదు—మన ఎకౌంట్స్ సెక్షన్‌లో పని చేసే స్వామి."

"ఆఁ" అంటూ నోరు తెరిచి, "ఈ ఆడవాళ్ళు ఎంతకి బరి తెగిస్తున్నారు, గురూ? కలికాలం... పెళ్ళి చూపులకి ముందే..." అంటూ మాటలు మింగేశాడు ఆ కొలీగ్.

"మన గురుడు స్వామి మాత్రం తక్కువ తిన్నాడా? ఈ పిల్లని చూడాలని ఆఫీసుకి సెలవు పెట్టి వెళ్ళాడు" అన్నాడు టైపిస్టు.

"శుభం."

* * *


"ఎస్... వాట్ కెన్ ఐ డూ ఫర్ యు" అంటూ ముత్యాల్లా రెండు పళ్ళు బయట పెట్టింది రిసెప్షనిస్టు...

'తల్లీ, మరీ అంత మోహంగా ముఖం పెట్టి మాట్లాడకమ్మా.. నీకు పుణ్యం ఉంటుంది. కొంచెం దూరంగా ఉండమ్మా... నీ నోటి తుంపర్లు, దుర్వాసన భరించ లేకుండా ఉన్నాను' అని మనసులో అనుకుంటూ "మిస్ పద్మావతీ దేవిగారు కావాలి" అన్నాడు వెంకటేశ్వరస్వామి.

"ఉఫ్ పద్మావతి... ఉఫ్ సెక్షన్..." అంటూ తాను పుట్టినప్పుడు కూడా ఇంగ్లీషులో ఏడ్చినట్లు ముఖం పెట్టింది.

"కె. ఎల్. పద్మావతీదేవి... సెక్షన్ తెలీదు. జూనియర్ అసిస్టెంట్—వయస్సు ఇరవై రెండు. మలక్‌పేటలో ఉంటున్నది. ఆమె తండ్రి గారి పేరు ఆకాశరాజుగారు. ఆయన ఎల్. ఐ. సి. లో పని చేస్తున్నారు. వారి స్వగ్రామం నారాయణవనం" అన్నాడు కొంచెం విసుగ్గా స్వామి.

"యు ఆర్ లక్కీ... ఐ సీ హర్... ప్లీజ్ బి సీటెడ్... ఆ సోఫాలో కూర్చోండి. బాస్ పని చేయడం లేదు. నా ప్యూన్ని పంపి ఆవిడ్ని పిలిపిస్తాను" అంటూ ఒక నవ్వు విసిరేసి ప్యూన్ని కేకే



పిండి రిసెప్షనిస్ట్.

స్వామి సోఫాలో చాలా అసీజీగా కూర్చున్నాడు. అతను పద్మావతిని చూడాలని తహతహలాడుతున్నాడు. తండ్రి చెప్పిన పెళ్ళి కూతురి వివరాలన్నీ అతనికి నచ్చాయి. కానీ పెళ్ళికూతురు కొంచెం లావుగా ఉంటుందనీ, కళ్ళజోడు పెడుతుందనే విషయమే అతనికి నచ్చలేదు. ఆడపిల్లలు లావుగా ఉంటే ఏం బాగుంటారు. పైగా కళ్ళజోడు ఒకటి. అతనికి గత రాత్రంతా నిద్ర పట్టలేదు. ఆఫీసుకు వచ్చి రాగానే లోన్స్ సెక్షన్ టైపిస్టుని అడిగి పద్మావతి అందచందాలు గురించి తెలుసుకున్నాడు. అయినా అతనికి సంతృప్తి కలగలేదు. పద్మావతిని వెంటనే చూడాలని అక్కడికి వచ్చాడు.

స్వామి ఆలోచనలు ఆగాయి. అతని గుండె గుడిగంటలా మ్రోగింది. ఫ్యాన్ వెనుక వస్తున్న చిన్నగున్న ఏనుగులాంటి ఆవిడ్ని చూడగానే అతని ప్రాణాలు పైకి పోవడానికి ప్రయత్నించి దూరంగా లగానే ... పోయినాయి. ఆ గుమ్మడికాయ పెద్ద పెద్ద గళ్ళ చీర కట్టుకుంది. భూతద్దాల్లాంటి కళ్ళజోడు పెట్టుకుంది. గుమ్మడికాయంత కొప్పు. దానిలో ... దారపువ్వు. ఏది అంగుళం ఎత్తుండావి హైహీల్స్, అవన్నీ చూడలేక రేసు పందాల్లో పారిపోయే వాడిలా బయటికి ఒక్క పరుగు తీశాడు స్వామి.

"హలో, రీటా. ఎంటలా... అలా పరుగెడుతున్నాడు" అంది ... అత ఊప్ గుమ్మడి కాయ.

"పద్మావతి కోసం వచ్చాడు. నువ్వే పద్మావతి అనుకుని —" అంటూ పకపకా నవ్వేసింది రిసెప్షనిస్ట్.

"పద్మావతి సెలవు పెట్టిందిగా" అంటూ ... వంకర్లు త్రిప్పి కాంటీన్ లోకి ... 

* * *

... సినిమా హాల్లో కూర్చుంది దేవి. పెళ్ళి కొడుకు ఆలోచనలకి దూరం కావాలని ఆమె ... సినిమాకి వచ్చింది. అప్పటికే న్యూస్‌రీల్ ప్రారంభించారు.

పోగొట్టుకున్న వస్తువుని వెతుక్కుంటున్న వాడిలా ఆ చీకట్లో తన సీటు నంబరు కోసం వెతుకుతున్నాడు స్వామి. ఆ లంబోదరి భయంకర రూపాన్ని మరిచిపోవడానికి అతనూ సినిమాకి వచ్చాడు.

సీటులో కూర్చుంటూ వాలి క్కరుచుకున్నాడు స్వామి.

కంగారుపడి తల పక్క సీట్లో కూర్చుంటున్న స్వామిని చూస్తూ నమిలెట సర్దుకుంది దేవి.

సుగంధ పరిమళాలు వెదజల్లుతున్న అందమైన పూల పొద పక్కన కూర్చున్నట్లు ఫీలవుతున్నాడు. స్వామి. బొద్దుగా ఉంటేనేం—అందమైన ముఖం. దీపంలాంటి నవ్వు— కళ్ళద్దాలు కూడా ఆమెకి అందంగానే ఉన్నాయనుకున్నాడు.

తన పక్కనేదో పెద్ద అందం ఉన్నట్లు ఫీలవుతున్నది దేవి. నల్లగా ఉంటేనేం కళ గల ముఖం. ఆజానుబాహుడు. చిన్న కళ్ళైనా చాలా చురుగ్గా ఉన్నాయనుకుంది.

వాళ్ళిద్దరి మధ్య ప్రేమ అంకురించింది.

ఈ అమ్మాయిని (అబ్బాయిని) వెంటనే ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని ఇద్దరూ విడివిడిగా అనుకున్నారు.

వాళ్ళిద్దరి మధ్య ప్రేమ పెరిగి పెరిగింది.

"నేను అతణ్ణే (ఆమెనే) ప్రేమించాను—పెళ్ళి చేసుకుంటాను. ఇక నాకు పెళ్ళి చూపులు అనవసరం." అని తమ తల్లితండ్రులకి ఆరోజు సాయంకాలమే చెప్పాలని విడివిడిగా తీర్మానించుకున్నారు.

వాళ్ళిద్దరి మధ్య ప్రేమ కెవ్వున కేకవేసి మాటలు నేర్పింది.

"ఈ అబ్బిగాడితో (అమ్మడితో) వెంటనే పరిచయం పెంచుకోవాలి... ప్రేమించాలి... పెద్దలు తలపెట్టిన ఈ అరేంజ్డ్ మారేజి నుంచి తప్పించుకోవా"లని ఇద్దరూ తహతహలాడుతున్నారు.

వాళ్ళిద్దరి మధ్యా ప్రేమ తప్పటడుగులు వేసింది.

అంతలో హఠాత్తుగా కరెంట్ పోయింది. తలుపులు తెరిచారు. ఈ అవకాశాన్ని నేలపాలు చేయకుండా ఆమె కేసి చూస్తూ చురుగ్గా అన్నాడు: "మీరా?"

"అవును... నేనే." కళ్ళజోడు ఎగరేసింది దేవి.

"ఇందాక మా ఆఫీసుకి వచ్చినట్లున్నారు."

"అవును" అందామె నిర్లిప్తంగా. పెళ్ళికొడుకు ఆమెకి గుర్తుకు వచ్చాడు.

"... శాంక్షన్ అయిందా?" అతను మాటల్ని పెం... న్నాడు.

"మీకెలా తెలుసు, నేను లోన్ కోసం వచ్చానని."

"బి—ఫోర్ గుమాస్తా చెప్పాడు."

"మీరు ఆఫీసులో చేసే పని ఇదేనా? ఆ ఆఫీసుకి వచ్చే ఆడవాళ్ళ అచూకీ తెలుసుకోవడమేనా మీ... ని" అంది కొంచెం కటువుగా. ఆమె ముక్కు పుడక ఎర్రగా మెరుస్తూంది.

"క్షమించండి" అన్నాడు స్వామి తనని ఆమె

THE INSTITUTE OF ENGLISH STUDIES
LANGUAGES are LIGHT HOUSES whose luminous BEAMS guide VOYAGING in the OCEAN of EDUCATION

ఆంగ్ల భాషాబోధక సంస్థ,
3, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్ళువరుకోటము ప్రక్కన)

16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు

ఒకే సంవత్సరములో

అధికపక్షము

ఆంగ్లములో

సంభాషించుటకును, పరిచయముచేసికొనుటకును

తపాలా ద్వారా

ఏకాంతి సమయములో



ప్రారంభమునుండి కాని—
లక్ష్యలక్షణ
పరిశోధన పద్ధతిలోకాని
ఇంగ్లీషు
నేర్చుకోవచ్చును.

నా మాతృభూమి యొక్క దక్షిణాగ్రములో, అలలతోనిండిన నీలసముద్రపు ఒడ్డులో, తల్లిగా అవతరించి, శిల్పహస్తములనందని సింగారమగువా! సౌందర్యవంతమైన రంగుల శిల్పమా! తపస్సులోనున్న కరుణారూపమా! కన్యాకుమారీ!

స్వామి వివేకానందుడు. మీ ముందున్న సముద్రపుగట్టులో తపస్సు చేసినది మాకు తెలియును. మీ పై మిణుకుమిణుకుమని తారలను మించి ప్రకాశించు వజ్రము, మా ఆస్తులు తప్పక ఒడ్డుచేరుటకు మార్గదర్శి చరిత్ర మాకు తెలియును.

అదే విధముగా, ఇప్పటివలె కళాలయొక్క ఉత్పత్తిని చూపుటకు ఆంగ్లభాష మార్గదర్శి.

ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చుకాని, 25 పైసల తపాలాబిళ్లతో లేఖవ్రాసిగాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

చేరుటకై దరఖాస్తు చేయుటకు ఆఖరు తేదీ లేదు. పూర్తి వివరములకును వెంటనే లేఖ వ్రాయండి.

G. SHANMUGASUNDARAM, Principal

తప్పుడు అంచనా వేస్తున్నానని భయపడుతూ. ఆ మనిషి అలా సీరియస్సైపోవడం దేవికి నచ్చలేదు. అందుకే ఆమె సంభాషణ పొడిగించింది. "మీరు తెలుగు సినిమాలు ఎక్కువ లైక్ చేస్తారా?"

"నో... నో. ఏదో కాలక్షేపానికి వచ్చాను. నేను ఎల్లవేళలా ఇంగ్లీషు సినిమాలే చూస్తాను" అన్నాడు. నవ్వుతూ స్వామి.

"ఎందుకో తెలుసుకోవచ్చా?"

"ఇంగ్లీషు సినిమాలో డైలాగులు, పాటలు, కథ నాకు అర్థం కావు. అందుకని ఇంగ్లీషు సినిమా చాలా హాయిగా, ఆనందంగా, ఉల్లాసంగా ఉంటుంది. అదే తెలుగు సినిమా చూస్తే అన్నీ అర్థమవుతాయి. ఏడుపు, వాంతులు, తలనొప్పి, కడుపు మంటా వస్తాయి. తెలుగు సినిమాలు చూసి అనవసరంగా ఆరోగ్యం పాడు చేసుకోవడమెందుకని నే వెళ్ళినప్పుడూ ఇంగ్లీషు సినిమాలు చూస్తాను.

అతని జవాబుకు ఫక్కున నవ్వింది దేవి. తనపై పువ్వులు కురుస్తున్నట్లు అనుభూతి చెందాడు స్వామి.

అంతలో రఘుమ్ అంటూ లైట్లు పోయాయి.

సినిమా ప్రారంభమయింది. హీరో హీరోయిన్లు చాలా చిన్న వయస్సులోనే ప్రేమలో పడి తోటలో ఆడుతూ, కాలవల్లో నానుతూ, కొండలపై ఎండుతూ పాటలు పాడుతున్నారు.

స్వామీ, దేవి ఊపిరి బిగపట్టి సినిమా చూస్తున్నారు.

అంతలో ఫిలిమ్ తెగింది. లైట్లు వెలిగాయి.

"అమాయకత్వానికి మారుపేరు చిన్న పిల్లలు... మీ రేమంటారు" అంటూ తన సంభాషణ పొడిగించాడు స్వామి.

"నేనే మంటాను—మీరు చెప్పింది కరక్టంటాను."

"చిన్నపిల్లల మాటలు చాలా అమాయకంగా, చాలా తమాషాగా ఉంటాయి. మా అక్కయ్య కొడుకు సెకండ్ క్లాసు చదువుతున్నాడు. ఆ మధ్య వాడికేమీ తోచకపోతే వాడికి ఇంగ్లీషులో డిక్టేషన్ చెప్పాను. అన్నీ తప్పులే రాశాడు. 'వెధవా... ఎప్పుడు చూసినా ఆటలే... నీకు జ్ఞాపక శక్తి తక్కువ. అందుకే నీకు ఇంగ్లీషులో ఇరవై మార్కులు వచ్చాయని గట్టిగా కేక వేశాను. అప్పుడు వాడేమన్నాడో తెలుసా?"

"ఎలా తెలుస్తుంది ... మీరే చెప్పాలి... మీ మనసులోని మాట నాకెలా తెలుస్తుంది" అంది మర్మగర్భంగా నవ్వుతూ, కళ్ళని విచిత్రంగా తిప్పుతూ.

వాళ్ళిద్దరి మధ్య ప్రేమ పరుగులు తీస్తున్నది.

'ఏమండోయ్, ఇది నా మనసులోని మాట కాదు. వాడన్న మాటలు మామయ్యా నువ్వూ మా స్కూల్లో సెకండ్ క్లాసులో చేరితే ఫస్టు మార్కులు నీకే వస్తాయన్నాడు." అంటూ పెద్దగా నవ్వాడు.

"మీ అక్కయ్య కొడుకు కథ చెప్పారా... నేను మా అక్కయ్య కూతురు కథ చెప్తాను. వినండి. దాన్ని మా పక్కింటి పిన్నిగారు ఏదో తమాషాకి పులిహోర ఎలా చేస్తారే చిన్నీ అని అడిగారు అప్పుడది ఏం చెప్పిందో మీకు తెలుసా?"

---

ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఓ కొత్త స్నేహితుడు దొరికినంత సంబరం. దానిని మళ్ళీ ఒకసారి చదివితే చిరకాల మిత్రుని కలిసినంత ఆనందం.

— గోల్డ్‌స్మిత్

---

"నాకెలా తెలుస్తుంది మీరే చెప్పాలి... మీ మనసులోని మాట నాకెలా తెలుస్తుంది." అన్నాడు కొంటెగా నవ్వుతూ స్వామి వాళ్ళిద్దరి మధ్య ప్రేమ గెంతులు వేస్తున్నది.

"నా మనసులోని మాట తరవాత చెప్తాను గానీ, మా చిన్ని చెప్పిన సమాధానం వినండి... చద్దన్నం."

ఆమె మాట పూర్తి కాకుండానే "చద్దన్నం" అంటూ కళ్ళు చిట్లించాడు స్వామి.

"అవును చద్దన్నమే" మా అమ్మ ఎల్లప్పుడూ చద్దన్నంతోనే పులిహోర చేస్తుంది... అందుకని మా చిన్ని..." అంటూ సన్నసన్నగా నవ్వింది దేవి.

"ప్రేమా... అభిమానం చాలా చిన్న వయసు లోనే అంకురిస్తాయి."

"అది పూర్వపు మాట... ఇప్పుడు కష్టాల్లో ప్రేమించుకుంటున్నారు."

"మన నవలలు" కథలు ఆధారంగా చేసుకుని చెప్తున్నారు.

"లేదు."

"మరి"

ఆమె మధురంగా కనుబొమలు ధనుస్సులుగా చేసి చూపుల బాణాల్ని వదిలింది.

అంతలో సినిమా ప్రారంభమయింది. వాళ్ళకి సినిమాతో పని లేదు. స్వామి వంక చూస్తున్నది దేవి.

దేవి వంక చూస్తున్నాడు స్వామి.

ప్రేమమాత్రలు తీసుకున్న వాళ్ళలా ఉన్నారు ఇద్దరూ.

"స్వామీ" అని అరిచాడు స్వామి వెనక సీట్లో కూర్చున్న ఆసామి. ఉలిక్కిపడ్డాడు స్వామి. గబుక్కున తెరకేసి చూశాడు. 'శుభం' అని కనబడింది. చివాల్న రిస్టువాచీ చూసుకున్నాడు. మూడూ ఇరవై అయింది. అప్పుడే ఇరవై నాలుగు రీళ్ళు అయిపోయాయని విస్తుపోయింది దేవి.

హాల్లో గోల... జనం అరుస్తూ బయటికి పరుగెడుతున్నారు. ఈ విషయం అర్థం కాలేదు స్వామికి. "ఏదో గోల జరిగేట్లుగా ఉంది... మనం బయటికి వెళ్తే మంచిది" అన్నాడు.

ఇద్దరూ బయటికి వచ్చారు. కాబిన్ దగ్గర సినీ ఆపరేటర్ చొక్కా పట్టుకుని ఎవరో, ఏదో అంటున్నారు. మేనేజర్ చేతులు జోడించి ఏదో చెప్తున్నాడు.. గోల.. అరుపులు... స్వామికి విషయం అర్థం కాలేదు. దేవి చొరవచేసి ఇద్దరు ముగ్గుర్ని అడిగి అసలు విషయం తెలుసుకుంది. ఇద్దరూ డ్యూయెట్ సాంగ్‌లా నవ్వుకున్నారు. ఆ తరవాత బృందగానంలా నవ్వారు.

ఆ నవ్వు కథ ఇది. ఆపరేటర్ మొదటి ఆరు రీళ్ళు బుద్ధిమంతుడిలా వేసి ఆ తరవాత పదిహేనో రీల్ వేశాడట. ఈ కథ ఇంతేలే... చాలా గొప్ప సినిమా అంటూ లొట్టలువేస్తూ జనం చూస్తున్నారట. 'శుభం' అని తెరమీద పడగానే రెచ్చిపోయారు— ఆపరేటర్ని పట్టుకున్నారు.

"ఇది ఆపరేటర్ తప్పే, అతను కావాలని ఏడో రీల్ బదులు పదిహేనో రీళ్ళు వేయలేదు. పొరపాటు జరిగింది—మీరు శాంతించాలి. మీకు అన్ని రీళ్ళు చూపిస్తాం ఇప్పుడు ఏడు రీళ్ళు చూపించాం. మిగతా ఎనిమిది రీళ్ళు చూపిస్తాం." అంటూ ప్రాధేయపడుతూ సంజాయిషీ ఇస్తున్నాడు మేనేజర్.

"ఈ సినిమా చూస్తే తలనొప్పి వస్తుంది." అన్నాడు స్వామి.

"వచ్చేస్తుంది" అంది దేవి.

"కాఫీ తాగుదామా?"

"విత్ ప్లెజర్"

ఇద్దరూ నడుస్తున్నారు.

"ఇంతకీ మీ పేరు చెప్పారు కాదు —" అన్నాడు స్వామి.

"మీరు అడగలేదుగా."

"ఇప్పుడు అడుగుతున్నాను"

"ముందు మీ పేరు చెప్పండి" అంటూ సిగ్గు అభినయించింది దేవి.

"నా పేరు వెంకటేశ్వరస్వామి" అన్నాడు స్వామి నడుస్తూ.

"ఆమె గబుక్కున ఆగి "మీకు చిక్కడపల్లిలో ఇళ్ళు ఉన్నాయి కదూ" అంది.

"ఆగారేం... అవును, మాకు చిక్కడపల్లిలో ఇళ్ళు ఉన్నాయి. నేను పని చేస్తున్న ఆఫీసుకే మీరీరోజు ఉదయం వచ్చారు. ఇంతకీ మీ పేరేమిటో చెప్పారు కాదు" అంటూ మామూలు ధోరణిలో అడిగాడు.

"నే నిప్పుడు నడుస్తూ చెప్తాను మీరిప్పుడు ఆగాలనిపిస్తుంది. నా పేరు పద్మావతి దేవి" అంది గబగబా నడుస్తూ.

"మీ నాన్నగారి పేరు ఆకాశరాజు గారు కదూ. మీది మలక్‌పేట కదూ... మీరు ఎ.జి. ఆఫీసులో పని చేస్తున్నారు కదూ" అన్నాడు హడావిడిగా ఆనందంగా, ఉత్సాహంగా.

అప్పటికే ఆమె సిగ్గుతో [illegible] వెళ్తున్న బస్‌లో ఎక్కేసింది. ఆమెకేసి చూస్తూ తానూ రిక్షా ఎక్కి "పోనీయ్" అన్నాడు స్వామి.

"ఇది మలక్‌పేట పోదమ్మా... సికిందరాబాద్ వెళ్తుంది" అని కండక్టర్ చెప్పగానే బస్‌లోంచి దూకేసింది దేవి.

"ఏమిటయ్యా... రిక్షా ఎక్కావ్ ఎక్కడి కంటే పోనీయ్... పోనీయ్ అంటావ్ నేనేం కంపెనీ మనిషిని కాదు. బేరాలు వ్యాపారాలు చేయను... దిగు దిగు" అంటూ రిక్షావాడు గదమాయించేసరికి చిన్నబుచ్చుకొని రిక్షా దిగాడు స్వామి.

సిగ్గుపడుతూ అతని దగ్గరికి వచ్చింది దేవి. ఆనందంతో మెలికలు తిరిగిపోతూ ఆమె దగ్గరికి వచ్చాడు స్వామి.

★